తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# ప్రజలందరికి సంక్షేమ ఫలాలు

## - మంత్రి రోజా -

పుత్తూరురూరల్, జనవరి 25 ప్రభాతవార్త:

పుత్తూరు రూరల్, మండలం తొరూరు సచివాలయ పరిధిలోని మంత్రి రోజా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు, యువత, ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలందరికి సంక్షేమ పథకాలు ఇవ్వడానికి కృషి చేస్తుందని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు మంజూరైన పథకాలను వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోఎంపీపీ మునివేలు, పుత్తూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో ఇందిరమ్మ, సర్పంచ్‌లు గోవిందస్వామి, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు రాంబత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘోర ప్రమాదం

## కల్‌రోడ్‌పల్లి వద్ద డివైడర్‌ను ఢీకొట్టిన టవేరా
## ఐదుగురు మృతి
## మరో ఐదుగురికి గాయాలు .. ఇద్దరి పరిస్థితి విషమం





చంద్రగిరి, జనవరి 25 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం పాలైన విచారకర దుర్ఘట బుధవారం కల్‌రోడ్‌ల్లి వద్ద జరిగింది. మండల పరిధిలోని పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి కల్‌రోడ్‌పల్లి వద్ద టవేరా వాహనం డివైడర్‌ను ఢీ కొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతూ మరొకరు సునీల్ మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో నలుగురు గాయాలపాలవగా, వీరిలో మరొకరి పరిస్థితి విషమంగా వున్నట్లు సమాచారం. మహారాష్ట్ర, షోలాపూర్ నుండి తిరుమల శ్రీవారి దర్శనార్థం రిషీకేష్, మయూర్, అజయ్, రోహన్, అంబదాస్, శ్రీనర్లేకర్, అంతర్వు, సునీల్, రాహుల్ 9 మంది భక్త బృందం ఈ నెల 23న బయలుదేరి వచ్చారు. తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని బుధవారం కాణిపాకం వెళుతుండగా అతివేగంతో డివైడర్‌ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో అంతర్ ఆనంత్ తెంబుకర్, మయూర్ మట్టమతి, రిషీకేష్ చందన్, అజయ్ నంగనాద్ లుత్తే, సునీల్ మృతి చెందారు. ప్రమాదం జరిగిన తీరును గమనిస్తే హృదయం ద్రవించకమానదనే రీతిన కారు ముందు భాగం ఛిద్రమయ్యింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న ఏఎస్పీ కులశేఖర్, డిఎస్పీ నరసప్ప, సిఐ ఓబులేష్, ఎస్ఐ హిమబిందు సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను 4 అంబులెన్స్‌ల ద్వారా తిరుపతికి రుయాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఓటరుగా గర్వపడండి.....
# ఓటు వేయడానికి సిద్ధంకండి

## జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ...మానవహారంలో పాల్గొన్న కలెక్టర్



తిరుపతిరూరల్, జనవరి25 ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనేది చాలా విలువైందని, ఓటుతోనే దేశ భవిష్యత్ నిర్ణయించబడుతుందని, ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఎస్వీ యూనివర్శిటీ ఆడిటోరియంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. అంతకమునుపు మునిసిఫల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, దేశ భవిష్యత్ యువత వినియోగించుకునే ఓటుపై ఉందన్నారు. జిల్లాలో బిఎల్‌ఓలు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, రెవెన్యూ యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి, తప్పులు లేని ఎస్‌ఎస్‌ఆర్ 2023, 13500 మంది నూతన ఓటర్ల నమోదు జిల్లాలో చేయగలిగామని అన్నారు. కొత్తగా ఓటరుగా నమోదైనవారికి ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఓటరు ఐడి కార్డులను అందదజేసారు. ఎవరు కూడా ఓటు హక్కు వినియోగించుకోకుండా మిగిలిపోరాదన్నారు. అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి పౌరుడు 18సంవత్సరాలు నిండినవాళ్లందరూ ఓటు హక్కుపొందాలని సూచించారు. ఓటును సరైన రీతిలో వినియోగించున్నప్పుడే ఒక మంచి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా నిష్పక్షపాతంగా వినియోగించుకునేందుకు భారత ఎన్నికల సంఘం సదవకాశం కల్పించిందన్నారు. అనంతరం కలెక్టర్ 90సంవత్సరాలు పైబడి, ఎక్కువసార్లు ఓటును వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్‌ను, అత్యుత్తమ ప్రతిభకనబరిచిన ఈఆర్‌ఓలు సత్యవేడు శ్రీనివాసరావు, చంద్రగిరి కనకనరసారెడ్డి, సూళ్ళూరుపేట, గూడూరు కిరణ్‌కుమార్, ఏఇఆర్‌ఓలు శిరీష, షేక్ జరీనా తదితరులు సన్మానం సర్టిఫికేట్స్ అందజేసారు. అందరితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ తహశీల్థార్ వెంకటరమణ, పవన్, ఆర్ఐ రామచంద్ర, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్



చిత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త:

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం ప్రక్రియలో చిత్తూరు జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానం నిలిచింది. చిత్తూరు జిల్లా 89.14 శాతం ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం పూర్తి చేసింది. పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పన నేపథ్యంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ జిల్లా అధికారిగా కలెక్టర్ హరినారాయణన్ ఎంపికయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో గవర్నర్ బిశ్వ భూషణ్ చేతుల మీదుగా కలెక్టర్ హరినారాయణన్ ప్రతిష్టాత్మక అవార్డును అందుకొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కలెక్టర్ హరినారాయణన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లలో రాజీపడొద్దు!

## భక్తులకు సకల సౌకర్యాలు,నిరంతరాయంగా సేవలు
## టిటిడి ఇఓ ధర్మారెడ్డి



తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:

సూర్యజయంతిని పురస్కరించుకుని శనివారం(ఎల్లుండి)ఉదయం నుంచి రాత్రి వరకు తిరుమలలో జరగనున్న సప్తవాహనాల వీక్షణకు విచ్చేయనున్న భక్తులకు రాజీలేని ధోరణితో సేవలందించాలని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి కోరారు. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వేచివుండి వాహనసేవలను వీక్షించే భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా తాగునీరు. అల్పాహారం, పాలు, టీ, కాఫీ, అన్నప్రసాదాలు అందించాలని,ఇందుకు అధికారులు, సేవకులు సిద్ధం కావాలని సూచించారు. తిరుమల కొండపై శనివారం రథసప్తమి,సూర్యజయంతి పర్వదినాన ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా ఏడువాహనసేవలు ఊరేగనున్నాయి. దాదాపు 1.50లక్షలమంది భక్తులు కూర్చుని వాహన సేవలు వీక్షించనున్నారన్నారు. 28వతేదీ ఉదయం 5.30గంటలకే మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి వాహనమండపం నుంచి తొలివాహనంగా సూర్యప్రభవాహనాన్ని అధిరోహించి ఊరేగుతారు. ఆ తరువాత వరుసగా ఉదయం 9గంటలకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటలకు గరుడవాహనం , మధ్యాహ్నం 1గంటకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటలకు చక్రస్నానం, సాయంత్రం 4గంటలకు కల్పవృక్షవాహన, సాయంత్రం 6గంటలకు సర్వభూపాలవాహనం, రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహన సేవలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్,సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఓలు, ఆయా విభాగాల అధికారులు, పిఆర్ఓ తలారి రవిలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల చల్లని ఆశీస్సులతో..

# నారా లోకేష్ పాదయాత్రకు !!



తెదేపా అధినేత చంద్రబాబునాయుడు దంపతుల ఆశీర్వాదం పొందుతున్న నారా లోకేష్

కుప్పం, జనవరి 25 ప్రభాతవార్త

రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయంగా మారుతున్న సుదీర్ఘ పాదయాత్రకు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం హైదరాబాదునుంచి బయలుదేరారు. హైదరాబాదు జూబ్లీ హిల్స్‌లోని తమ నివాసంలో తన తల్లిదండ్రులైన మాజీ సిఎం,ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు, శ్రీమతి నారా భువనేశ్వరిల మది నిండిన ఆశీర్వాదాలను లోకేష్ అందుకున్నారు. తొలుత తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి వారి ఆశీర్వాదం పొందారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు నారా లోకేష్‌ను ఆత్మీయ ఆలింగనం చేసుకుని ఆశీర్వదించారు. అనంతరం తన అత్తమామలైన నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, శ్రీమతి వసుంధరల ఆశీర్వాదాలు పొందారు. తన సతీమణి శ్రీమతి నారా బ్రాహ్మణి నారా లోకేష్‌కు నుదుటన తిలకం దిద్ది ఎదురేగి వచ్చారు. ఇక నారా లోకేష్ తనయుడు నారా దేవాన్ష్ సుదీర్ఘ పాదయాత్రకు బయలుదేరిన తనతండ్రిని గట్టిగా హత్తుకోవడం.. కొంచెం బుంగమూతి పెట్టిన తన ముద్దుల తనయుడికి నారా లోకేష్ నవ్వించి తన స్వగృహంనుంచి పాదయాత్రకు బయలుదేరారు. ఈ ఫోటోలు సోషియల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏది ఏమైనా 400రోజుల పాటు 4వేల కిలోమీటర్ల మేర నారా లోకేష్ రేపటినుంచి యువగళం పాదయాత్రకు కుప్పం నుంచి శ్రీకారం చుట్టనున్నారు.

## తిరుమలలో నారాలోకేష్
### -నేటి ఉదయం శ్రీవారి దర్శనం

తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:

తెలుగుదేశం జాతీయ కార్యదర్శి, యువనేత నారాలోకేష్ బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. ఆయన టిఎస్ఆర్ విశ్రాంతి భవనంలో బసచేశారు. నేటి ఉదయం ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, ఆశీస్సులందుకోనున్నారు. 27వతేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా యువగళం పేరుతో చేపట్టనున్న పాదయాత్ర విజయవంతం కావాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించనున్నారు.



తిరుపతి పోలీస్ పెరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ రిహార్సల్ కవాతును స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వరరెడ్డి



చిత్తూరు పోలీసు శిక్షణా మైదానంలో గణతంత్ర దినోత్సవ రిహార్సల్ కవాతును స్వీకరిస్తున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

## చిత్తూరులో త్రీకెరన్



చిత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త:

25వ జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా బుధవారం జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, డిఆర్ఓ రాజశేఖర్‌లతో కలిసి చిత్తూరు గాంధీ విగ్రహం నుండి జడ్పీ కార్యాలయం మీదుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ వరకు నిర్వహించిన త్రీకెరన్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, డిఎల్‌డిఎ రవికుమార్, పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాధ రెడ్డి, పరిపాలన అధికారి ఖాదర్‌వలీ, ఉప పర్యాటక అధికారి ఉమాపతి, కార్తీకేయ, ఆనంద్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు భూపేష్‌గోపినాథ్, వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ప్రతిజ్ఞ చేస్తున్న అడిషనల్ ఎస్పి అడ్మిన్ జె. వెంకట్రావు, ఆర్ఐలు చంద్రశేఖర్, శ్రీనివాసులు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది



# శివరాత్రికి శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబు!

శ్రీకాళహస్తి,జనవరి 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే నెల 13 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తుదిమెరుగులు దిద్దుతున్నారు. ఫిబ్రవరి 5 నాటికి అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఇంజనీరింగ్ విభాగం ఇఇ మురళీధర్‌రెడ్డి ఇఓ వికె సాగర్‌బాబుకు భరోసా ఇచ్చారు. బుధవారం ఇఓ సాగర్‌బాబు జరుగుతున్న పనులను ఆకస్మికంగా పరిశీలించారు. శాసనసభ్యులు బియ్యపు మధుసూధన రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదేశాల మేరకు పనులు యుద్ధ ప్రాతిపదికపై నిర్వహిస్తున్నారు. ఎప్పటి కప్పుడు ఓ వైపు ఇఓ సాగర్‌బాబు తన సిబ్బందిని సమన్వయ పరచుకొని పనుల్లో వేగం పెంచారు. ఆలయాధికారులు, సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు ఇఓ వికె సాగర్‌బాబు సూచనలతో ఉరుకులు పరుగుల మీద ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు.

### ధూర్జటి కళాప్రాంగణం ఓ ప్రత్యేక ఆకర్షణ:ఇఓ

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్ని ఈ ఏడాది ఘనంగా నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామని ఇఓ తెలిపారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక కార్యక్రమాల్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భోళా శంకరుడు నాట్యప్రియుడు కాబట్టి ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో 13 రోజుల పాటు ఇక్కడ ప్రత్యేకంగా కళాప్రాంగణం ఏర్పాటు చేస్తున్నామని దానికి ధూర్జటి కళాప్రాంగణం అని నామకరణం చేస్తున్నట్లు ఆయప వివరించారు. కొత్త దనాన్ని కోరుకునే ప్రజలకు, శివభక్తులకు ధూర్జటి కళాప్రాంగణంలో ఈ సారి వేదిక బ్యాక్ గ్రౌండ్‌ను రూపకల్పన చేయటానికి నిర్ణయించామన్నారు. 13 రోజుల పాటు సంప్రదాయ నృత్యాలు, రంగస్థల నాటకాలు, హరికథలు, ధార్మిక ప్రసంగాలు ఉంటాయని తెలిపారు.





ఉత్సవ వాహనాలకు వేస్తున్న రంగులను, రధాలను పరిశీలిస్తున్న ఇఓ

### ఆర్చిలతో ప్రత్యేకాకర్షణ:

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్దమైంది.ఇప్పటికే పట్టణమంతా విద్యుత్ వెలుగులకు సిద్ధం చేశారు. పట్టణ శివారుల్లో వచ్చే భక్తుల్ని ఆకట్టుకునే రీతిలో ఆర్చిలను ఏర్పాటు చేశారు. అంతేకాక శ్రీకాళహస్తి తిరుపతి మార్గంలోని కూడలిలో కూడా ఆర్చిలతో పాటు ప్లేక్సీల్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యుత్ దీపాల దేవుళ్ళను దక్షిణ కైలాసానికి దించుతున్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థికసాయం

కుప్పంరూరల్, జనవరి 25 ప్రభాతవార్త

చిత్తూరు నగరంకు చెందిన విజయలక్ష్మి అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ కుప్పంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందింది. అయితే డిశ్చార్జి అయ్యే సమయంలో డబ్బులు చాలకపోవడంతో కుప్పం సమాచారం సొసైటీ సభ్యులను సంప్రదించగా వారు వెంటనే ఆమెకు ఆర్థికసాయంను తమవంతుగా అందించారు. ఈ సందర్భంగా దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారంకు చర్యలు

కుప్పంరూరల్, జనవరి 25 ప్రభాతవార్త



మండలంలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ సురేష్‌బాబు పేర్కొన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఎంఆర్‌పిఎస్ నేతలు మాట్లాడుతూ సమావేశానికి కొంతమంది అధికారులు తూట్లు పొడుస్తున్నారన్నారు. కుప్పంలో కొందరు జ్యూవెలరీ దుకాణాల వారు ప్రజలకు తప్పుడు బిల్లులు ఇచ్చి మోసం చేస్తూ ప్రశ్నించేవారిపై కేసులు పెడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జానకమ్మ, ఎస్సై లక్ష్మిరెడ్డి, ఇరిగేషన్ డిఇ హరినాథ్‌రెడ్డి, ఇఒపిఆర్‌డి విజయదత్, నేతలు పిజి సెల్వం, దేవరాజు, గణేష్, రాజ్‌కుమార్, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఓటు చాలా అమూల్యమైనది : తహశీల్దారు మురళీ

గంగవరం, జనవరి 25, ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా అమూల్యమైనదని,18 సంవత్సరాలు వయస్సు నిండిన యువతీ యువకులు అందరూ ఓటరుగా నమోదై ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు మురళీ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల స్థాయి అధికారులు,విద్యార్థినిలు స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి పలమనేరు,మదనపల్లె జాతీయ రహదారిపై ప్లేకార్డులతో ర్యాలీగా వెళ్ళి గంగవరం ఓవర్ బ్రిడ్జి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివప్రసాద్,ఆర్ఐ రామ్మూర్తి,జూనియర్ అసిస్టెంట్ సోమినాథ్‌పిళ్లై,విఆర్వోలు మురళీ,సుధాకర్,రెవెన్యూ సిబ్బంది బద్రి, సంతోష్, ప్రకాష్, పిచ్చయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంతోనే ప్రజాస్వామ్య సంరక్షణ

గుడిపాల, జనవరి 25 ప్రభాతవార్త:



ఓటు హక్కు వినియోగంతోనే ప్రజాస్వామ్యం సంరక్షించబడుతుందని డిప్యుటీ తహసిల్దారు కళ్యాణి పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రం గుడిపాలలో పాఠశాల, కళాశాల విద్యార్థులు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సబర్మతి, రెవెన్యూ సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ఒక ఆయుధం

బంగారుపాళ్యం, జనవరి 25 ప్రభాతవార్త:

జాతీయ ఓటర్ల దినోత్సవంను టేకుమంద ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. హెడ్మాస్టర్ అబ్దుల్ సుభాన్, సోషియల్ టీచర్ వెంకటస్వామిలు మాట్లాడుతూ ఓటు హక్కు ఒక ఆయుధం వంటిదని విద్యార్థులకు వివరించారు. దేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తూ ఓటు హక్కు సింబల్‌ను ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షంషీర్‌ఖాన్, రవిచంద్రారెడ్డి, జయప్రకాష్, వేణురెడ్డి, కుసుమ, సుబ్బులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 27, 28 తేదీల్లో స్క్రీనింగ్ పరీక్షలు

చిత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త:

చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో అవుట్ సోర్సింగ్ విధానంలో వివిధ పోస్టులకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు ఈ నెల 27, 28 తేదీల్లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు కమీషనర్ డాక్టర్ జె.అరుణ పేర్కొన్నారు. నగర పరిధిలో బోర్ అపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, గార్డెనర్ పోస్టులకు గత నవంబర్ నెలలో దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని, ఈ మేరకు వీరికి ఈ నెల 27, 28 తేదీల్లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

## గోసంరక్షణ పథకంకు రూ.1లక్ష విరాళం

**కాణిపాకం, జనవరి 25 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలోని శ్రీ సిద్ధి వినాయకగోసంరక్షణట్రస్ట్‌కుఒ భక్తుడు బుధవారం లక్ష రూపాయల విరాళంను అందజేశారు. హైదరాబాదు శేరిలింగనపల్లికి చెందిన నాగేశ్వరరావు అనే భక్తుడు ఈ పథకానికి 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మొత్తంను దాత కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరిటెండెంట్ కోదండపాణిలకు అందజేశారు. దాత కుటుంబసభ్యులకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయుడు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 104 సేవలకు అపూర్వ స్పందన

**తవణంపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** మండలంలోని ఎగువ తవణంపల్లిలో నిర్వహించిన 104 సేవలకుఅపూర్వ స్పందన లభించింది. తవణంపల్లి వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో బుధవారం ఎగువతవణంపల్లిలోఫ్యామిలీ ఫిజీషియన్‌భాగంగారోగులకువైద్యసేవలుఅందించారు. అలాగే గర్భవతులకు పరీక్షలునిర్వహించిమందులుపంపిణీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ సుబ్రమణ్యంరెడ్డి, శ్రీదేవి, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రేపటి నుండి పక్కాగా ప్లాస్టిక్ నిషేధం

– మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ

చిత్తూరు, జనవరి 24 ప్రభాతవార్త: జాతీయ హరిత ట్రిబ్యూనల్ మార్గదర్శకాలు, ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నుండి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు పూర్తిగా నిషేధిస్తున్నట్లు కమీషనర్ డాక్టర్ జె.అరుణ పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ వార్డు కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ చిత్తూరు నగరంలో గురువారం నుండి ప్లాస్టిక్ ఫ్లెక్సీల తయారీ, ఏర్పాటు చేయడాన్ని పూర్తిగా నిషేధిస్తున్నామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలోఎంహెచ్ఒడాక్టర్‌లోకేష్, ఎసిపిరామకృష్ణుడు, సంబంధితఅధికారులు పాల్గొన్నారు.

## ఎంవిఐ రవీంద్రానాయక్‌కు సత్కారం

పుంగనూరు,జనవరి 25 ప్రభాతవార్త :

స్థానిక నూతన మోటార్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రవీంద్రానాయక్‌ను గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు బుధవారం సత్కరించారు. జిల్లా ఎస్సీ ఎస్టీమానిటరింగ్‌సెట్ సభ్యుడు,రాష్ట్రగిరిజన సంఘ నాయకుడు బాణావత్ మునేంద్రానాయక్ అధ్వర్యంలో జరిగిన భాగంగా ఎంవిఐను సత్కరించి మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. వైఎస్ ఎంపిపి ప్రభాక ర్‌నాయక్, గిరిజన సంఘ నాయకులు నాగేనాయక్,బుక్యాభానుప్రసాద్, నాగరాజ, శ్రీనివాస్, కృష్ణానాయక్ పాల్గొన్నారు.

## మంత్రి సారథ్యంలో విద్యుత్‌రంగంలో విప్లవం -ఎంపిపి అక్కిసాని

పుంగనూరు,జనవరి 25 ప్రభాతవార్త :



రాష్ట్రవిద్యుత్‌శాఖా మంత్రిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు ఆరంభమయ్యాయని ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి అన్నారు. బుధవారం ఎంసిపల్లిలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు.ఈకార క్రమంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి నేతృత్వంలో రైతాంగం కోసం విప్లవాత్మక అభివృద్ధి ఆరంభమైందన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎంకే ఉడా ఛైర్మన్ నల్లబాల వెంకటరెడ్డియాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సౌరవిద్యుత్‌ను మరింతగా ప్రోత్సహించడానికి ఇప్పటికే కార్యాచరణఆరంభమైందన్నారు.ప్రజాప్రతినిధులు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,వైకాపానాయకులుపాల్గొన్నా రు

## విఆర్ఏ మృతికి నివాళి అర్పించిన తహశీల్దార్

వెదురుకుప్పం, జనవరి 25 ప్రభాతవార్త :

మండలంలోని బొమ్మయ్యపల్లె పంచాయితీకి చెందిన విఆర్ఏ చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో తహశీల్దార్ పుల్లా రెడ్డి పూల మాల వేసి బుధవారం నివాళి అర్పించారు. అనారోగ్యంతో మృతి చెందిన విఆర్ఏ పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి కారణాలు తెలుసుకున్నారు.

## ఓటర్‌గా నమోదు చేసుకోవాలి : ప్రిన్సిపాల్

వెదురుకుప్పం, జనవరి 25 ప్రభాతవార్త :

18 సంత్సరాలు పూరైనవారు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవలని వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణశారద తెలిపారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరుగా నమోదు చేసు కుని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల్లో నిజాయితీగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్సీ కోఆర్డినేటర్ అరుణ,ఐక్యూఏసీకోఆర్డినేటర్‌వెంకటేశు,వైఆర్‌సికోఆర్డినేటర్‌శంకర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలసిన కుప్పం తెదేపా నేతలు

కుప్పం, జనవరి 25 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కుప్పంకు చెందిన తెలుగుదేశం పార్టీ యువనేతలు పిఎస్ సతీష్‌కుమార్, నాగవిశ్వేశ్వర్, సురేష్‌నాయుడులు కలిశారు. షంషాబాద్ ఎయిర్‌పోర్టులో నారా లోకేష్‌ను కలసి ఘనంగా సత్కరించారు. యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని తాము దేవుడ్ని ప్రార్థించినట్లు తెలిపారు.

## విద్యార్థులు ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవాలి

కుప్పం, జనవరి 25 ప్రభాతవార్త



విద్యార్థులు ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలని ఐఆర్ఎం డిగ్రీ కాలేజ్ ఛైర్మన్ బిఎం దయానిధి సూచించారు. బుధవారం కళాశాలలో ఉద్యోగావకాశాలపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎలిఫినిటీ టెక్నాలజీస్ సంస్థ సిఇఒ అజయ్‌కుమార్‌రెడ్డి, కళ్యాణ్ ఫౌండేషన్ ఛైర్మన్ పవన్ కళ్యాణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగం అందరి బాధ్యత

కుప్పంరూరల్, జనవరి 25 ప్రభాతవార్త



ఓటుహక్కు వినియోగం అందరి బాధ్యత అని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ అధికారి మాధవన్ పేర్కొన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాని ్న బంగానతంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు గంగాధరం, రవిరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## గడప గడపకు మన ప్రభుత్వంతో సమస్యలు పరిష్కారం

– ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

గుడిపాల, జనవరి 25 ప్రభాతవార్త:



క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని చీలాపల్లి సచివాలయం పరిధిలో బుధవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, తహసిల్దారు బాబు రాజేంద్రప్రసాద్, ఎంపిడిఓ ఉపేంద్ర, మండల పార్టీ కన్వీనర్ జనార్ధన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాహుల్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## న్యాక్ గుర్తింపులో భాగస్వాములు కండి

– పివికెయన్ కళాశాల కోఆర్డినేటర్ డా.సి.మీరాసాహెబ్

చిత్తూరురూరల్, జనవరి 25 ప్రభాతవార్త:

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపన్ యూనివర్శిటీ పరిధిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు యూనివర్శిటీ న్యాక్ గుర్తింపు ప్రక్రియలో భాగంగా నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ నుంచి మెయిల్స్ రానున్నట్లు పివికెయన్ కళాశాల కోఆర్డినేటర్ డా.సి.మీరాసాహెబ్ ఒక ప్రకటనలోతెలిపారు. వివరాలకుసెల్. 7382929664, 9573607925లను సంప్రదించాలని కోరారు.

## నిజాయితీ ఓటు - దేశ ప్రగతికి చోటు

చౌడేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త

నిజాయితీ ఓటు దేశ ప్రగతికి చోటని తహశీల్దార్ మాధవరాజు అన్నారు. బుధవారం 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే పట్టణంలో ర్యాలీ, బస్టాండులో ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. మేకలచిన్నేపల్లి ఉన్నతపాఠశాలలో సీనియర్ సిటిజన్‌ను సన్మానించారు.ప్రిన్సిపాల్‌సాయిశంకర్‌రెడ్డి, ఆర్.ఐ సుధాకర్‌నాయక్, ప్రధానోపాధ్యాయురాలు నాగమల్లిక, ఎన్ఎస్ఎస్ బాలకృష్ణ, వీరభద్రయ్య, బాలాజీ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలి :సిఐటియూ

పలమనేరు,జనవరి 25,ప్రభాతవార్త:

అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని,ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని సిఐటియూ నాయకులు డిమాండ్ చేశారు.ఈమేరకు స్థానిక సిడిపిఓ కార్యాలయం వద్ద బుధవారం వారు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి ఇవ్వాలని,పెండింగ్‌లో ఉన్న టిఏ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఐసిడిఎస్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షు,కార్యదర్శులు భారతి శ్యామల,విజయలక్ష్మి,యశోద,రాణి,అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత

పెద్దపంజాణి,జనవరి 25,ప్రభాతవార్త:

ఓటు హక్కు వినియోగించుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని తహసీల్దార్ హనుమంతు తెలిపారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం సీనియర్ ఓటర్లకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ విశ్వనాథ్,ఎంఈఓ హేమలత,వైకాపా మండల కన్వీనర్ భాగరెడ్డి,జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి,వైస్ ఎంపిపి జీడీ బాబు,సర్పంచులు అఖిల జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన తెదేపా వార్డు మాజీ మెంబర్

సదుం,జనవరి25 ప్రభాతవార్త

మండల పరిదిలోని బూరగమంద పంచాయతీకి చెందిన ఒకటవ వార్డు మాజీ సభ్యుడు తెదేపా ముస్లీం మైనారిటీస్ ఉపాధ్యక్షుడు పి.కరీంసాహెబ్ బుధవారం వైకాపాలో చేరారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయనకు వైకాపా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైకాపా బూరగమందసచివాలయ కన్వీనర్ వెంకటరెడ్డి, ఉన్నత పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ గణేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, భగీరథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి సిఎం కప్ ఎంపిక పోటీలు

చిత్తూరురూరల్, జనవరి 25 ప్రభాతవార్త:

చిత్తూరు డిఎస్ఏ క్రీడామైదానంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడాంశాలలో బుధవారం జిల్లా స్థాయి సిఎం కప్ ఎంపిక పోటీలు నిర్వహించినట్లు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ సిఇవో మురళీక్రిష్ణ, చీఫ్ కోచ్ ఎ.బాలాజీలు తెలిపారు. అదేవిధంగా ఈనెల 23న తిరుపతిలో 9 క్రీడాంశాలలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. కాగా ప్రతిభ చూపిన క్రీడాకారులు ఫిబ్రవరి రెండవ వారంలో ఉమ్మడి జిల్లాల నుంచి 14 క్రీడాంశాలలో తిరుపతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి సిఎం పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు



## అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ లక్ష్యం

వాకాడు, జనవరి 25, ప్రభాతవార్త

మౌలిక సదుపాయాలు కల్పించి, ఈ ప్రాంత అభివృద్ధికి ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు అన్నారు. బుధవారం వాకాడు మండలం వాలామేడు, కొండూరు పంచాయితీ పరిధిలోని ఎస్సి కాలనీ, ఎస్టీకాలనీలో ఎమ్మెల్యే పర్యటించి ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు కరపత్రాన్ని మహిళలకు అందజేసారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుతో మాట్లాడుతూ వాలామేడు, కొండురు గ్రామంలోని ఎస్సీ కాలనీ, ఎస్టికాలనీ ఏరియాలో పూర్తి స్థాయిలో అన్ని వీధులకు సిసి రోడ్లు వేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి వాటంగారి వెంకటరమణయ్య, సర్పంచ్ శంకరమ్మ, ఎంపిడిఓ గోపినాథ్, తహశీల్దార్ సారంగపాణి, ఎస్సై రఘునాథ్, ఎంఈఓ బాబు, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, వైద్య అధికారి రామకృష్ణ, ఏపిఎం వెంకట్రావు, ట్రాన్స్‌కొ ఎఇ నవీన్ బాబు, సర్పంచిలు అనిల్ కుమార్ రెడ్డి, నాగరాజు, కిషోర్ కుమార్, సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, నాయకులు మాజీ ఎంపిపిదువ్వూరుమధుసూధన్‌రెడ్డి,మత్స్యకార కాపులు, వివిధ రకాల సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పౌరుని ప్రథమ హక్కు

వాకాడు, జనవరి 25, ప్రభాతవార్త



ఓటు హక్కును తప్పనిసరిగా ప్రతిపౌరుడు తమ ఓటుహక్కును వినియో గంచుకోవాలని వాకాడు ఇన్చార్జి తహశీల్దార్ సారంగపాణి అన్నారు. బుధవారం 13వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుండి వాకాడు అశోక్ పిల్లర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ బాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సెల్వరాజ్, రెవెన్యూ సిబ్బంది, వాలంటీర్లు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ పై లబ్దిదారులకు అవగాహన

వాకాడు, జనవరి 25, ప్రభాతవార్త

జగనన్న లే అవుట్‌లో మంజూరైన పక్క గృహాలు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని లబ్ధిదారులకు బుధవారం హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం, చీమల పాడు గ్రామాలలో గృహ నిర్మాణమును నిర్మించుకోనుటకు లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పంచాయితీ కార్యదర్శి సుభాషిని, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్లాస్టిక్ సంచుల నిషేదం

– కమిషనర్ వెంకటరామయ్య



వెంకటగిరి, జనవరి 25, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వెంకటగిరి పురపాలక సంఘ పరిధిలో ఉన్న ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ ఫ్లెక్సీలు తొలగించాల్సిందిగా వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ బి.వెంకటరామయ్య నోటీసులు జారీ చేశారు. 26 జనవరి 2023 నాటి నుంచి ప్రభుత్వ నిషేదిత ప్లాస్టిక్ ఫ్లెక్సీలను తొలగించాలని, ప్రభుత్వ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే జీవో ఎంఎస్ నెంబరు 65, 75ల ప్రకారం ఫ్లెక్సీ బ్యానర్‌లపై చదరపు అడుగు ఒకటికి రూ.100 అపరాధ రుసుము వసూలు చేయడంతో పాటు అట్టి ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్‌లను స్వాధీనం చేసుకుని శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించి వాటికైన ఖర్చులను కూడా ఫ్లెక్సీలు వేసిన వారిపై వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

– తహసీల్దారు అజ్మతుల్లా ఖాన్

బాలాయపల్లి, జనవరి 25, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు అజ్మతుల్లా ఖాన్ తెలిపారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు అజ్మతుల్లాఖాన్, ఎంపీడీవో వినీల్‌కుమార్, ఆర్ఐ పూర్ణచంద్రరరావులు సీనియర్ సిటిజన్‌ను మర్యాద పూర్వకంగా పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించారు. ఎన్నికల సమయంలో మంచి వ్యక్తిని ఎన్నుకోవా లన్నారు. తహసీల్దారు కార్యాలయం నుంచి బస్టాండు ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. కళాశాల విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు మేకలయ్య, ఆదిశేషయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు. ఓటు హక్కును వినియోగించేటప్పుడు సమర్థవంతమైన నాయకులను, ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు వినియోగించాలని ఈవోపీఆర్‌డీ మోహన్‌రాజు కోరారు.

## ఓటు వజ్రాయుధం లాంటిది - ఎంపీపీ తనూజారెడ్డి

వెంకటగిరి, జనవరి 25, ప్రభాతవార్త:



ఓటు వజ్రాయుధం లాంటిదని ఎంపీపీ తనూజారెడ్డి తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్‌లను సన్మానం చేశారు. ఎంపీపీ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. ఈ సమావేశంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, తహసీల్దారు శ్రీనివాసులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు అర్చన తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

– తహశీల్దార్ పద్మావతి

కోట, జనవరి 25 ప్రభాతవార్త



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని తహశీల్దార్ పద్మావతి అన్నారు. ఓటు దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కోట తహశీల్దార్ కార్యాలయం వద్ద సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో సామాన్యుడి వజ్రాయుధంఓటే అన్నారు. యువత పాత్ర ఎక్కువగా ఉండాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలోడిప్యూటితహశీల్దార్‌మల్లికార్జునరావు, సచివాలయ ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

కోట, జనవరి 25 ప్రభాతవార్త

కోట, వాకాడు, చిట్టమూరు మండలాల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పద్మవీణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీని అమలుచేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ర్యాలీలు, సభలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీఓ నంబర్ 1ను రద్దు చేయాలని కోరారు.

## రెండోరోజు కొనసాగిన జెఇఇ మెయిన్స్ పరీక్షలు

కోట, జనవరి 25 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జెఇఇ మెయిన్స్ పరీక్షలు బుధవారం కూడా నిర్వహించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించారు. పరీక్షా సమయం పూర్తయ్యే వరకు అభ్యర్థులు ఎవరినీ బయటకు పంపించలేదు. సిసి కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించారు.

## సూళ్లూరుపేటలో జాతీయ ఓటరు దినోత్సవం

సూళ్లూరుపేట, జనవరి 25 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే స్థానిక బస్టాండు వద్ద మానవహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం భారీ ప్రదర్శన నిర్వహించారు. ఓటు విలువను చాటిచెబుతూ ఓటుకు అమ్ముకోవద్దంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రముని, తహశీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ ప్రమీలరాణి, మున్సిపల్ కమిషనర్ నాగిశెట్టి నరేంద్రకుమార్, ఛైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోండి

– తహశీల్దార్ గోపినాథ్‌రెడ్డి



దొరవారిసత్రం, జనవరి 25 ప్రభాతవార్త

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు నమోదు చేయించుకోవాలని తహశీల్దార్ గోపినాథ్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో దొరవారిసత్రం మండల కేంద్రంలో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం దొరవారిసత్రంలో ర్యాలీ నిర్వహించారు. సీనియర్ సిటిజన్లకు 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సన్మానం చేశారు. వీరితో పాటు ఎంపిడిఓ శింగయ్య ఉన్నారు.

## బాలికలూ.. మీరు ధైర్యంగా ఉండండి

తడ, జనవరి 25 ప్రభాతవార్త

బాలికలు ధైర్యంగా ఉండి తమ హక్కులు, చట్టం గురించి తెలుసుకోవాలని తడ ఎస్ఐ జె.పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన తడలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దిశ చట్టం గురించి ఆయన బాలికలకు వివరించారు. బాలికా సంరక్షణ చట్టాల గురించి వివరించారు. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, విద్యాలయం సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

## తడలో జాతీయ ఓటర్ల దినోత్సవం

తడ, జనవరి 25 ప్రభాతవార్త

13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని తడలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పాత, కొత్త ఓటర్లను సన్మానించారు. తహశీల్దార్ వి.రామయ్య ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం ప్రత్యేకత గురించి సమావేశం నిర్వహించారు. సీనియర్ సిటిజన్‌గా తడకండ్రిగకు చెందిన పరింగి కృష్ణయ్యను, 18 ఏళ్ల నిండిన ఓటరుగా అదే గ్రామానికి చెందిన మొలకల్ మోహన్‌కృష్ణను ఈ సందర్భంగా తహశీల్దార్ సన్మానించారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ

గూడూరు, జనవరి 25 ప్రభాతవార్త



గూడూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థులకు మితవాదులు, అతివాదులు అనే అంశంపై జనసేన పార్టీ భగత్‌సింగ్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ వ్యాసరచన పోటీల ద్వారా వారికి స్వాతంత్ర్య సమరయోధుల పట్ల, మన చరిత్ర పట్ల అవగాహన కల్పించడం హర్షణీయమన్నారు. బిఎస్‌యు సభ్యులు విశ్వ శివప్రసాద్ మాట్లాడుతూ పోటీలు నిర్వహించడానికి సహకరించిన ప్రధానోపాధ్యాయురాలికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ విద్యార్థి విభాగం సభ్యులు కౌశిక్, సాయి, రిజ్వాన్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ ఆధ్వర్యంలో ఉచిత హెచ్‌ఐవి పరీక్షలు

నాయుడుపేట, జనవరి 25 ప్రభాతవార్త



నాయుడుపేట పట్టణంలోని జైహింద్ కాలనీ, లోతువానిగుంట ప్రాంతాల్లోని ప్రజలకు నవజీవన్ ఏపీశాక్స్ ప్రాజెక్టు వారిచే హెచ్‌ఐవి పరీక్షలు నిర్వహించారు. బుధవారం ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు హెచ్‌ఐవి స్థితిని తెలియజేయడానికి ఉచితంగా హెచ్‌ఐవి పరీక్షలు నిర్వహించారు. ఆర్ఏఎఫ్ కరపత్రాల ద్వారా హెచ్ఐడి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి వారి అంగీకారంతో ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ ఏపిశాక్స్ టి.ఐ.ప్రాజెక్ట్ మేనేజర్ కె.బాలాజి, ఎఎన్ఎం జి.హరిత, ఓఆర్‌డబ్ల్యు వి.జ్యోతి, పిఇలు పాల్గొన్నారు.

## వేగం వద్దు ప్రాణాలే ముద్దు

– టౌన్ సిఐ హజరత్‌బాబు



గూడూరు, జనవరి 25 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాద నివారణ వారోత్సవాల్లో భాగంగా ఆటోడ్రైవ ర్లకు, స్కూటర్ల డ్రైవర్లకు గూడూరు వన్‌టౌన్ సిఐ జి.హజర త్‌బాబు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేగం వద్దు ప్రాణాలే ముద్దు అనే నినాదంతో రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులకు సూచనలు, సలహాలిచ్చారు. వేగం వద్దు ప్రాణాలే ముద్దు అంటూ ఆటోడ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు సూచించారు. వాహనాలను తనిఖీ చేసి లైసెన్స్, సంబంధిత పత్రాలను తనిఖీ చేశారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## యువగళంతో అరాచక పాలనకు చరమగీతం

కోట,జనవరి 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో రోజు రోజుకూ పెరిగిపోతున్న వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువ గళం పాదయాత్ర చేపట్టనట్లు తిరుపతి జిల్లా తెదేపా కార్యదర్శి,తూపిలిరాధకృష్ణారెడ్డి అన్నారు. ఆయన కోటలో బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ యువ గళం పాదయాత్ర పార్టీ శ్రేణల్లో సమరోత్సాహాన్ని కలిగిస్తోందన్నారు.వైకాపా పాలనలో ప్రజలకు ఎదురువుతున్న కష్టనష్టాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి జనవలోకి వెళ్లనున్న లోకేశ్ పాదయాత్రంలో భాగస్వాముల కావడానికి శ్రేణలు సమాయత్తవుతున్నాయన్నారు.

## చిల్లర దుకాణంలో చోరీ

శాంతిపురం, జనవరి 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన శాంతిపురంలోని అంబిక ప్రొవిజనల్ స్టోర్‌లో చోరీ జరిగింది.మంగళవారం రాత్రి మూసి ఉన్న దుకాణంలో గుర్తు తెలియని దొంగలు చొరబడి షట్టర్ పైకి లేపి దుకాణంలోని 15వేల నగదు, అరవై వేల విలువ చేసే సిగరెట్లు, ఇతర వస్తువులు పట్టుకెళ్లినట్లు దుకాణదారుడు పేర్కొన్నారు. చోరీకి పాల్పడిన వారు దుకాణం పక్కన గల సిసి కెమెరాలను పైకి తిప్పేశారు. రాళ్లబూదుగూరు ఎస్సై మునస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 2024 ఎన్నికలే టార్గెట్!

# తెలుగు యువత కమిటీలో తిరుపతినేతలకు పదవులు



తిరుపతి,జనవరి 25ప్రభాతవార్త: 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే తెలుగుదేశంపార్టీ కేడర్‌ను బలోపేతం చేసుకునే దిశగా అడుగులేస్తోంది. ఇందుకు యువతను ప్రోత్సహించేందుకు అవసరమైన కార్యాచరణ దిశగా వెళుతూ తెలుగు యువత రాష్ట్రకమిటీలో పదవులను కట్టబెట్టారు. టిడిపి అధినేత,జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్రపార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు,తిరుపతి నాయకులు సుగుణమ్మ, నరసింహయాదవ్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చిన్నబాబు నాయకత్వంలో తిరుపతిలో ఇద్దరు నాయకులకు పదవులు దక్కాయి. తెలుగుయువత అధికారప్రతినిధిగా కంకణాల రజినీకాంత్ నాయుడును నియమించారు. 2004 నుంచి పార్టీకోసం సైనికుడిలా పనిచేస్తూ స్థానికంగా ప్రజలతో, పార్టీ కార్యకర్తలతో మమేకమై పార్టీ బలోపేతానికి రాజీలేని పోరాటం చేస్తున్నాడు. గతంలోనూ నగర తెలుగుయువత అధికార ప్రతినిధిగా, 2012లో తెలుగుయువత అధ్యక్షుడుగా, 2014లో తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధిగా చేసిన సేవలకు గుర్తింపుగా పార్టీ అధిష్టానం కంకణాల రజినీకాంత్ నాయుడుకు రాష్ట్రకమిటీలో స్థానం కల్పించారు. పార్టీ గెలుపే ప్రాణంగా పనిచేస్తానన్నారు.

**-యువత రాష్ట్ర కార్యదర్శిగా సుమన్‌నాయుడు:**

తిరుపతికి చెందిన యువనేత పెమ్మసాని సుమన్‌నాయుడు పార్టీకి చేస్తున్న సేవలకు గుర్తింపుగా తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. 2024 ఎన్నికల్లో పార్టీని గెలిపించుకునే దిశగా పనితీరు ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేజిక్కించుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేసేలా అందరితో కలసి పనిచేస్తానన్నారు.

## భూపంపిణీకి భూములు పరిశీలించి సిద్ధం చేయండి : జాయింట్ కలెక్టర్



బంగారుపాళ్యం, జనవరి 25 ప్రభాతవార్త: భూములు లేని నిరుపేదలకు గుర్తించి వారికి వ్యవసాయం చేసుకోవడానికి కొంత భూమి వుండేలా చూడాలని, ప్రధానంగా దళితులు, గిరిజనులకు భూమి ఇవ్వడానికి అందుకు అనుగుణంగా ప్రభుత్వ భూములను గుర్తించాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. అలాగే దళితవాడలకు స్మశానాలు తప్పనిసరిగా వుండేలా ఏర్పాట్లు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ బుధవారం బంగారుపాళ్యం మండలం కెజి సత్రం వద్ద దళితుల కోసం స్మశాన స్థలంను పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ సత్వరం స్మశాన వాటికకు వెళ్ళే దారి వున్న స్థలంలో స్మశానంను ఏర్పాటు చేయాలని తహసిల్దారు బెన్నురాజ్‌ను ఆదేశించారు. అలాగే మండల పరిధిలో ఇతర దళితవాడలకు సంబంధించి స్మశానాలకు భూములను సత్వరం ఎంపిక చేయాలన్నారు. మహాసముద్రం, చికూరిపల్లిల్లో భూముల్లో పట్టాలు ఇవ్వడానికి జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ భూములను పరిశీలించారు.

## పౌరసరఫరాల గిడ్డంగులు తనిఖీ

చిత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త: ఏపి పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ఎం.శ్రీనివాసమూర్తి బుధవారం బంగారుపాళ్యం, గంగాధరనెల్లూరు, చిత్తూరు నగరంలోని పౌరసరఫరాల గిడ్డంగులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గోడౌన్ డిప్యూటీ తహసిల్దార్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యం, ఇతర నిత్యవసర వస్తువులను సకాలంలో వినియోగదారులకు అందించడానికి చర్యలు తీసుకొంటుందన్నారు. ఈ మేరకు గిడ్డంగుల్లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసిల్దార్లు సైతం రేషన్ షాపులకు సకాలంలో సరుకులను సరఫరా చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు డీలర్లు గోడౌన్ల నుండి రేషన్ షాపులకు సకాలంలో బియ్యం అందుతుందని ఎపి పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్రీనివాసమూర్తికి తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం : జాయింట్ కలెక్టర్

చిత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త: ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటు హక్కు కీలకమని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. అలాగే ఓటు హక్కు నమోదులో 18 సంవత్సరాలు నిండిన యువత ముందంజలో వుండాలని జాయింట్ కలెక్టర్ పిలుపిచ్చారు. చిత్తూరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లో బుధవారం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంకు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశాంసపత్రంతో పాటు మెమెంటో ప్రధానోత్సవం, సీనియర్ సిటిజన్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## పరశురామేశ్వరుని దర్శించుకున్న ఢిల్లి ఆశ్రమాధిపతి



శ్రీకాళహస్తి రూరల్,జనవరి 25 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడుమండలం గుడిమల్లాంలో వెలసిన పరశురామేశ్వరుని సన్నిధిలో బుధవారం న్యూఢిల్లి ఆశ్రమ పీఠాధిపతి శ్రీపాద వల్లభ వెంకట విశ్వనాథం పూజలు జరిపించుకున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన శ్రీపాద వల్లభ వెంకటవిశ్వనాథం స్వామిని స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పురావస్తుశాఖ పర్యవేక్షణలో ఉన్న పరశురామేశ్వరాలయాన్ని సందర్శించాలని కోరారు. ఆయన అభ్యర్థన మేరకు స్వామి గుడిమల్లంను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పేడు మండలంలో స్వామి మరచిపోని విధంగా శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి స్వాగతం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా స్వామి గుడిమల్లం ఆలయాన్ని సందర్శించిన స్వామి ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి విగ్రహాలను తాను ఉత్తర భారత దేశం చూడలేదని వ్యాఖ్యానించారు. ఆలయ చరిత్రను శాసనసభ్యుడు వివరించారు. ఆలయ నిర్మాణాన్ని గమనించిన స్వామి ఇలాంటి కళాఖండాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆలయ చైర్మెన్ నరసింహులు, కిషోర్‌కుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి కావేటి తిరుమలయ్య, కాగా తొండమనాడులోని వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జయచంద్రారెడ్డి,హరినాథ్‌రెడ్డి, భాస్కర్ తదితరులు స్వాగతం చెప్పిన వారిలో ఉన్నారు.

## తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా సుమన్‌నాయుడు



పుత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త : తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా పెమ్మసాని సుమన్ నాయుడును నియమిస్తూ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు. చాలా సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న సుమన్‌నాయుడు సత్యవేడు నియోజకవర్గ కోటాలో నియమితులైనప్పటికీ నగరి నియోజకవర్గ పరిధిలోని నగరి మండలం ఒ.జి.కుప్పం గ్రామం ఇతని స్వస్థలం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని చెబుతూ... తనపై నమ్మకం వుంచి పదవి ఇచ్చిన టిడిపి జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబు, చిత్తూరు జిల్లా మాజీ అధికార ప్రతినిధి పోతుగుంట విజయ్‌బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్విమ్స్ ప్రొఫెసర్‌కి ఎంబిఎస్ఐ అవార్డు



తిరుపతినగరం,జనవరి 25 ప్రభాతవార్త : బయో ఇన్ఫార్మెటిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఉమా మహేశ్వరికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మహారాష్ట్ర నాగపూర్‌నందు రాష్ట్ర సంత్ తుకడోజి మహరాజ్ యూనివర్సిటి నందు మన రాష్ట్రం తరపున అందుకున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ ఓ ప్రకటనలో తెలిపారు. భారత దేశంలో ఒక్కో రాష్ట్రానికి ఒక్కో అవార్డు ఇవ్వడం జరిగిందని, దీనిలో స్విమ్స్ యూనివర్సిటీ బయోఇన్ఫర్మేటిక్స్ విభాగాధిపతి అయిన ఎ.ఉమా మహేశ్వరి టీచింగ్ మరియు రీసెర్చ్‌లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు అవార్డు దక్కిందన్నారు. ప్రొఫెసర్ ఉమామహేశ్వరిని స్విమ్స్ సంచాలకులు డాక్టర్ బి.వెంగమ్మ, వివిధ విభాగాధిపతులు, డాక్టర్లు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## శ్రీకాళహస్తి వాసికి విశిష్టసేవా పతకం



శ్రీకాళహస్తి, జనవరి 25 ప్రభాతవార్త : శ్రీకాళహస్తికి చెందిన శెట్టిపల్లి.శ్రీనివాసరావుకు భారతదేశం అందించే త్రివిధ దళసేవా పతకాన్ని నేడు జరిగే గణతంత్ర్యదినోత్సవ వేడుకల్లో భారత ప్రభుత్వం అందించనుంది. భారత ఎయిర్‌ఫోర్స్‌లో 32 సంవత్సరాలుగా ఎయిర్ కమాండర్‌గా విధులు నిర్వహి స్తున్న శ్రీనివాసరావు క్రమశిక్షణ, విధులపట్ల అంకితభావం, విశిష్టసేవలను గుర్తించిన భారత ప్రభుత్వం అవార్డుకు ఎంపికచేసింది. భారత ప్రభుత్వం అందించే అరుదైన పతకాల్లో 'త్రివిదదళ విశిష్ట సేవా పతకం' ఒకటి. అది పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి వాసికి లభించడం అభినందనీయం. శ్రీకాళహస్తిలో సుపరిచియస్తుడు శెట్టిపల్లికృష్ణయ్య కుమారుడు శ్రీనివాసరావు. శ్రీకాళహస్తి మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా, ఛైర్మన్‌గా సమర్ధవంతంగా పరిపాలించారు. ఆయన జవాబుదారీతనం పట్టుదలను గుర్తించిన నాయకులు ఎన్‌పిఎ పరిధిలోకి వెళ్ళిన టౌన్‌బ్యాంకు పగ్గాలను అందించి కాపాడారు. ఆయన వారసుడుగా శ్రీనివాసరావు విధులు నిర్వహించి దేశ అత్యున్నత పతకాన్ని సాధించి శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టను ఇనుమడించినందుకు పలువురు అభినందించారు.

## దొంగల్ని పట్టించిన సిసికెమెరా

### -24గంటల్లో లడ్డూకౌంటర్ చోరీ కేసు ఛేధన

తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలకొండపై భక్తులకు లడ్డూప్రసాదాలు విక్రయించే 36వనంబర్‌కౌంటర్‌లో నగదు చోరీచేసిన కేసులో ఇద్దరు దొంగలను తిరుమల 1టౌన్ పోలీసులు పట్టుకున్నారు. సిసి కెమెరాల్లో రికార్డయిన పుటేజీ ఆధారంగా లడ్డూకౌంటర్‌లో నగదును చోరీచేసిన పాత నేరస్తులు తిరుపతి దామినేడుకు చెందిన సీతాపతి, అతినికి సహకరించిన చందును బుధవారం ఉదయం అరెస్టు చేశారు. ఈ వివరాలను తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి మీడియాకు తెలిపారు. నగదు రికవరీ చేసినట్లు చెప్పారు.

## అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు



తిరుపతి కార్పొరేషన్, జనవరి 25 ప్రభాతవార్త : తిరుపతి రుయా ఆసుపత్రి మార్చురీలో ఉన్న ఐదు అనాధ మృతదేహాలకు ముస్లీం జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మార్చురీ వద్దకు చేరుకుని ఐదు మంది మృతదేహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ మృతదేహాలను రుయా ఆసుపత్రికి సంబంధించిన మహాప్రస్థానం వాహనంలో స్థానిక బాలాజీ కాలనీలోని తిరుపతి నగర పాలక సంఘ హింధూ స్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం జేఏసి, నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహెబ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తిరుపతిలో ముస్లిం జేఏసి ఆధ్వర్యంలో తిరుపతి శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా వర్కింగ్ కమిటీ చైర్మన్ బండ్ల చంద్రశేఖర్ రాయల్, కార్పొరేటర్లు నరేంద్ర, రామస్వామి, వెంకటేశ్వర్లు, అమరనాథ్ రెడ్డి, ఎన్జీవో నాయకులు, రుయా వరప్రసాద్ పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

కాణిపాకం, జనవరి 25 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో అమలు అవుతున్న నిత్య అన్నదానం పథకానికి ఓ భక్తుడు బుధవారం ఒక లక్ష రూపాయల విరాళంను అందజేశారు. కృష్ణా జిల్లా పామిడిముక్కల గ్రామంకు చెందిన ఏడుకొండల అనే భక్తుడు నిత్య అన్నదాన పథకానికి 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాత ఈ మొత్తంను కుటుంబసభ్యులతో కలిసి చెక్కు రూపంలో ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, సూపరిటెండెంట్ కోదండపాణికు అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సంజీవన్న పాలనలో పేదలకు, మహిళలకు పెద్దపీట



ఓజిలి, జనవరి 25, ప్రభాతవార్త : ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు గజమాలలతో డప్పు, మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో మహిళలు, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వైసిపి యువ నాయకులు యుసులూరు కమలాకర్ అన్నారు. బుధవారం వార్త దినపత్రికతో మాట్లాడుతూ నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా ఉంటూ సూళ్లూరుపేట నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో ఉంచుతూ ఓజిలి మండలం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్యకు మండల ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే సంజీవయ్య పంచాయితీలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఆయన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో వీధి వీధికి గడపగడపకు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలకడంలో పూల వర్షం కురిపించారని అన్నారు. అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంతో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సూళ్లూరుపేట నియోజకవర్గానికి అహర్నిశలు శ్రమ పడుతు న్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యే సంజీవయ్య అని ఓజిలి మండల ప్రజల తరపున ఎమ్మెల్యే సంజీవయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దారిదోపిడి కేసులో నిందితుడి అరెస్ట్



దొరవారిసత్రం, జనవరి 25 ప్రభాతవార్త : దొరవారిసత్రం మండలం పోలిరెడ్డిపాలెం గ్రామ సమీపంలో జరిగిన దారిదోపిడి కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు నాయుడుపేట డిఎస్పి రాజగోపాల్‌రెడ్డి బుధవారం తెలిపారు. బాలాయపల్లి మండలం పిగిలాం గ్రామానికి చెందిన మల్లెల శివకృష్ణ విధుల్లో భాగంగా సూళ్లూరుపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా, వెంబడించిన ముగ్గురు వ్యక్తులు అతని బైక్‌ను ఆపి ఇనుపరాడ్డుతో దాడి చేసి అతని వద్ద ఉన్న నగదు, సెల్‌ఫోన్ లాక్కెళ్లిన విషయం తెలిసిందే. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా బుధవారం పోలిరెడ్డిపాలెం సమీపంలో తమిళనాడు రాష్ట్రం పెరుమాళ్‌నగర్ గ్రామానికి చెందిన మనోజ్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నాయుడుపేట డిఎస్పి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వీరు అంతర్‌రాష్ట్ర దొంగలముఠా సభ్యులని, మొత్తం ముగ్గురు ఉన్నారని, మరో ఇద్దరి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారని తెలిపారు. వీరు గతంలో కూడా తమిళనాడు రాష్ట్రంలో ఏడు దారిదోపిడి కేసులు, మూడు దొంగతనాల కేసుల్లో ప్రధాన నిందితులుగా ఉన్నారని తెలిపారు. ఈ కేసును వేగంగా దర్యాప్తు చేసి నిందితుని పట్టుకున్న నాయుడుపేట సిఐ వైవి సోమయ్య, దొరవారిసత్రం ఎస్ఐ తిరుమలరావులను అభినందించారు.

## వైసీపీ గెలుపునకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి

### - నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



వెంకటగిరి, జనవరి 25, ప్రభాతవార్త: త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా కృషి చేయాలని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఆయన నివాస గృహం వద్ద నిర్మిస్తున్న వైసీపీ పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. 2024లో జరగబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలని కోరారు. నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు 70 శాతం మంది వచ్చారని, మిగిలిన వారు కూడా వస్తే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పారు. తిరుపతి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపుకు కృషి చేయాలన్నారు. కల్వరి మండలానికి చెందిన 22 సచివాలయ కన్వీనర్లు రామ్‌కుమార్‌రెడ్డిని కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు శంకర్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కడప బ్రహ్మయ్య, సురేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు షార్‌లో గణతంత్ర దినోత్సవం

శ్రీహరికోట (తడ), జనవరి 25 ప్రభాతవార్త : శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్)లో ఇటీవల జరిగిన అనూహ్య సంఘటనల అనంతరం గురువారం గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తున్నారు. 74వ రిపబ్లిక్ వేడుకల సందర్భంగా శ్రీహరికోటలోని కేంద్రీయ పాఠశాల ఆవరణలో సిఐఎస్ఎఫ్ దళాల కవాతు, గౌరవ వందనాలను షార్ అధికారులు స్వీకరించనున్నారు. షార్‌లో సిఐఎస్ఎఫ్ జవాను, ఎస్ఐలు ఆత్మహత్యలకు పాల్పడటం, ఆ తర్వాత ఎస్ఐ సతీమణి కూడా షార్‌లోనే ఆత్మహత్య చేసుకోవడం వంటి సంఘటనలతో కలకలం రేగిన తర్వాత మళ్లీ వారు సాధారణ విధులకు హాజరవుతున్నారు. రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా వివిధ దళాలు కవాతు నిర్వహించి సైనిక వందనం చేసే సాంప్రదాయం ఉంది. దీనికి తగ్గట్లు స్పేస్‌సెంట్రల్ స్కూలు విద్యార్థులు, పోలీసులు, సిఐఎస్ఎఫ్ దళాలు కలిసి విజ్ఞాన, వినోద కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తుంటారు. అవన్నీ జరపడానికి షార్‌లో చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఇండియన్ పోలీస్ మెడల్‌కు షార్ సీనియర్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్ రేఖా నంబియార్ ఎంపికయ్యారు.

## నాయుడుపేటలో ఓటర్ల దినోత్సవం



నాయుడుపేట రూరల్, జనవరి 25 ప్రభాతవార్త : నాయుడుపేట పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా నాయుడుపేట తహశీల్దార్ మాకర్ల రాజేంద్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక, ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి తదితరులు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండి ప్రతి ఒక్కరూ ఓటు అనే బ్రహ్మాస్త్రంతో శాశించగలిగే హక్కును భారత రాజ్యాంగం మనకు కల్పించిందని అన్నారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్లను సన్మానించారు. పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ఓజిలిలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

ఓజిలి, జనవరి 25, ప్రభాతవార్త : ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం అని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ డి. లాజరస్, ఎంపిడిఓ రజనీకాంత్, ఎంఈఓ శైలజ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ లాజరస్, ఎంపిడిఓ రజనీకాంత్ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఇరిగేషన్ శాఖ ఏఈ, విఆర్ఓ నిరంజన్, జూనియర్ అసిస్టెంట్ మహేష్, సాయి, ఉపాధ్యాయులు, పలు శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్‌చే ఉద్యానవన పంటల పరిశీలన



కుప్పం, జనవరి 25 ప్రభాతవార్త : చిత్తూరు జిల్లా ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్ బుధవారం కుప్పం, శాంతిపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఉద్యానవన పంటలను పరిశీలించారు. కుప్పం మండలం బంగానత్తం వద్దగల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో వివిధ రకాల నారు మొక్కలు, పూలసాగు గ్రీన్‌హౌస్‌లను పరిశీలించారు. కమతమూరు, నూలుకుంట వద్ద పాలీహౌస్, బొప్పాయి పంటసాగు గురించి అడిగి తెలుసుకున్నారు. చందం వద్ద మైక్రో ఇరిగేషన్ గురించి రైతులతో చర్చించారు. కార్యక్రమంలో డిహెచ్ఓ మధుసూధన్‌రెడ్డి, ఉద్యానవన అధికారి డింపు ప్రియ, ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న సీనినటుడు గౌతమ్‌రాజు

కాణిపాకం, జనవరి 25 ప్రభాతవార్త: ప్రముఖ సీనినటుడు గౌతమ్‌రాజ్ బుధవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయస్వామిని దర్శించుకొన్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ సూపరిటెండెంట్ కోదండపాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేద మండపంలో వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలో సైతం ఆయన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు బాలాజీనాయుడు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే సుపరిపాలన: జడ్పీ ఛైర్మన్

బంగారుపాళ్యం, జనవరి 25 ప్రభాతవార్త: రాష్ట్ర సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ద్వారానే సుపరిపాలన సాధించవచ్చునని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. బుధవారం మహాసముద్రం సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం గ్రామ సచివాలయాల ద్వారా నిజం అవుతున్నదన్నారు. మంచినీటి కోసం జడ్పీ నిధుల నుండి 8 లక్షల రూపాయల మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రెడ్డప్ప, జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి, జడ్పీటిసీ సోమశేఖర్, వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, సర్పంచ్ శరత్‌చంద్రారెడ్డి, వైకాపా నాయకులు దొరస్వామి, మహేంద్ర, జగదీష్, ప్రకాష్‌రెడ్డి, చంద్రారెడ్డి, జయదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారం గొలుసు కేసులో నిందితుడికి రిమాండ్



చౌడేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త : బంగారం గొలుసు కేసులో నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఆయన కథనం మేరకు...మండలంలోని గడ్డంవారిపల్లి పంచాయతీ పెద్దకంపల్లికి చెందిన లీలావతి(61)గ్రామ సమీపంలో అక్కగార్లగుట్ట వద్దగల తన పొలంలో గడ్డికోసు కొనేది. అదే గ్రామానికి చెందిన మునిరామయ్య(51) వృద్ధురాలి మెడలోని 12గ్రాముల బంగారం గొలుసును దొంగలించుకొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఆనెల 11న కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఈక్రమంలో ఈనెల 24న సాయంత్రం నిందితుడు మునిరామయ్యను తెల్లనీళ్ళపల్లి క్రాస్‌వద్ద అరెస్టు చేసి అతని నుంచి బంగారాన్ని స్వాధీన పరచుకొని పుంగనూరు కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్ఐ వివరించారు.

## వాహనం ఢీకొని విద్యార్థి మృతి

సదుం,జనవరి25ప్రభాతవార్త : మండల పరిదిలో ఒక విద్యార్థి వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన జరిగింది. సదుం గ్రామ పంచాయతీ భట్టువారిపల్లె ఎరుకలపురంకు చెందిన గోకుల్(9)అనే విద్యార్థి బట్టువారిపల్లె ప్రాథమిక పాఠశాలలోనాలుగవ తరగతి చదువుతున్నాడు. సాయంత్రం పాఠశాల వదలిన తరువాత ఇంటికి నడుచుకుని వెళుతుండగా వాహనం ఢీకొంది. వాహనదారుడు ఆపకుండా వెళ్లిపోయాడు. గ్రామస్థులు బాలుడిని హుటాహుటిన సదుం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే అప్పటికేబాలుడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. దీనితో బాలుడి తల్లిదండ్రులు బోరున విలపించారు. గ్రామస్థులు కూడా కంట తడిపెట్టారు. గ్రామంలో విషాద ఛాయలుఅలముకున్నాయి.

## పులిచెర్ల మండలంలో మంత్రి పల్లెబాట ప్రారంభం

కల్లూరు, జనవరి 25ప్రభాతవార్త : రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పులిచెర్ల మండలంలో బుదవారం నుంచి పల్లెబాట కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈకార్యక్రమంలోబాగంగా మతుకువారిపల్లె, చల్లావారిపల్లె, వెంకటదా సరపల్లె, దిగువపోకలవారిపల్లె పంచాయతీలలో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా మతుకువారిపల్లె, చల్లావారిపల్లె,చెరకువారిపల్లె, పెద్ద హరిజనవాడలలో తాగునీటి శుద్ధి కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం వెంకటదాసరపల్లె, దిగువపోకలవారిపల్లెల్లో సచివాలయభవనం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తితిదే బోర్డు సభ్యుడు పోకలఅశోక్‌కుమార్,జడ్పీమాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, అటవీశాఖ మాజీ డైరెక్టర్‌పృధ్వీరెడ్డి, ఎంపీపీ సురేంద్రనాధరెడ్డి, జడ్పీటీసీలు మురళీధర్,సోమశేఖర్‌రెడ్డి, ఆర్‌డీఓ రేణుక, జిల్లా ప్రింటింగ్ ప్రెస్ అధ్యక్షుడు మురళీమోహన్‌రెడ్డి, పులిచెర్ల, సదుం,సోమల సచివాలయాల కన్వీనర్లు ముర్వత్‌భాషా,ప్రకాష్‌రెడ్డి,మంజునాద్,వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## బాబును కలసిన ఎస్కెఆర్



చౌడేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును బోయకొండ మాజీ ఛైర్మన్, పురాతన ఆలయాల పునర్నిర్మాణ కర్త ఎస్.కె.వెంకట్రమణారెడ్డి కలిశారు. హైదరా బాదులోని ఆయన నివాసంలో కలసి తేదేపా జాతీయ కార్యదర్శి తలపెట్టిన యువగళం పాదయాత్రను గురించి జిల్లాలో చేపట్టాల్సిన విధివిధానాలపై చర్చించినట్లు ఎస్కెఆర్ తెలిపారు. అనంతరం వేంకటేశ్వర స్వామి ప్రతిమను బహూకరించారు. ఎస్కెఆర్ తనయుడు ఎస్‌వి రాజశేఖర్‌రెడ్డి ఆయనతోపాటు వున్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ

వడమాలపేట, జనవరి 25 ప్రభాతవార్త: మండలంలోని టీసీ అగ్రహారం, దళితవాడ గ్రామాల్లో అభివృద్ధి పనులకు మంత్రి రోజా బుధవారం భూమిపూజ చేశారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా టీసీ అగ్రహారం గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో రూ.23 లక్షల అంచనా విలువతో మంజూరైన డ్రైనేజీ కాలువల నిర్మాణానికి, రూ.26.50 లక్షలు అంచన విలువతో తాగునీటి బోరు పైపులైన్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వడమాలపేట తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో అరుణ, వైస్ ఎంపీపీలు ఉపేంద్రవర్మ, లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ రవి, సర్పంచ్‌లు, మునిబాబు, వెంకటేష్, రాజశేఖర్, రవిరెడ్డి, యాదవేంద్రారెడ్డి, కిరణ్, బాల, వేణు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### పాస్‌పోర్టు దారిపోయినది

నా పేరు బారువోలు చాముండేశ్వరి, భర్త సుబ్రమణ్యం, నేను ఓజిలి మండలంలోని రాచపాలెం గ్రామ కాపురస్తురాలును. నా వయస్సు 34సం॥లు, నేను ప్రభుత్వం వారి నుండి హెచ్‌పై 065069006433315 నెంబరు గల పాస్‌పోర్టును పొంది ఉన్నాను. దీనిని తీసుకొని రాచపాలెం నుండి జెరాక్స్ నిమిత్తం ఓజిలికి వస్తూ వుండగా అనుకోని విధంగా మార్గమధ్యంలో పోయినది. ఎవరికైనా దొరికి వుంటే దయతో నాకు చేర్చవలసినదిగా మనవి